TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :156 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: ఆదివారం 24-08-2025 పేజీలు:4 వెల: 2.00

## సూర్యాపేటలో సుపారీ గ్యాంగ్ కలకలం

సూర్యాపేట,సూర్యాపేట జిల్లా కేంద్రంలో మరోసారి సుపారీ మర్డర్ యత్నం బయటపడడంతో స్థానికంగా కలకలం చెలరేగింది. సమాచారం ప్రకారం, ఓ బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిని లక్ష్యంగా చేసుకుని ఒక సుపారీ గ్యాంగ్ కారులో వెంబడించింది. అప్రమత్తమైన వారు వెంటనే బైక్ దిగి సమీపంలోని వైన్స్‌లోకి పరుగెత్తడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వైన్స్‌లో ఉన్న స్థానికులు గ్యాంగ్‌పై దాడికి దిగగా, పరిస్థితి చేజారిపోతుందనుకున్న వారు తాము వచ్చిన కారులో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సంఘటనతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇక, ఇదే ప్రాంతంలో రెండు నెలల క్రితం కూడా ఇలాంటి సుపారీ మర్డర్ యత్నం జరిగినట్లు-స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పటి నుంచి పెద్దగా శాంతించని ఈ పరిణామాలు మళ్లీ చోటు-చేసుకోవడంతో ఇక్కడ సుపారీ గ్యాంగ్‌ల దాడులు పెరుగుతున్నాయా?' అనే సందేహం కలుగుతోంది. వరుసగా ఇలాంటి ఘటనలు జరగడం వల్ల సూర్యాపేటలో భయాందోళనలు మరింత పెరిగాయి.

# సురవం సుధాకర్ రెడ్డి మృతిపట్ల ప్రముఖుల సంతాపం..



హైదరాబాద్: సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి సీతక్క, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. రెండు సార్లు నల్లగొండ ఎంపీగా విజయం సాధించిన సురవరం పేదల అభ్యున్నతి కోసం పనిచేశారన్నారు. ఒక మంచి వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని చెప్పారు.సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సురవరం మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు భావాలను పునికిపుచ్చుకొని జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నేత సురవరం అని చెప్పారు. తెలంగాణకు చెందిన ఆయన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేయడం మనకు గర్వకారణమన్నారు. రెండు సార్లు నల్లగొండ ఎంపీగా పనిచేసిన ఆయన ప్రజల పక్షపతిగా పేదల అభ్యున్నతి కోసం పని చేశారని గుర్తుచేసుకున్నారు. ఒక మంచి వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రజాస్వామ్య వాదులకు తీరని లోటు: మంత్రి సీతక్క

సురవరం మృతిపట్ల మంత్రి సీతక్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిత్యం ప్రజా సంక్షేమం కాంక్షించిన సైద్ధాంతిక నిబద్ధుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన కన్నుమూయడం వాపక్షాలకు, ప్రజాస్వామ్య వాదులకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కొండ్రవుపల్లి వంటి మారుమూల గ్రామం నుంచి వెలిగి, జాతీయ స్థాయిలో సీపీఐ ప్రధాన నేతగా ఎదిగిన సుధాకర్ రెడ్డి అనేక ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నడిపిన అసమాన్య కమ్యూనిస్టు నాయకుడని సీతక్క స్మరించారు.

నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారు: ఎంపీ వద్దిరాజు

సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి సీపీఐకి, తెలంగాణ సమాజానికి తీరని లోటన్నారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్ట్ భావాలను పునికిపుచ్చుకుని జీవిత పర్యంతరం తాను నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడని చెప్పారు. రెండు సార్లు నల్లగొండ ఎంపీగా, సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పేద, బడుగు, బలహీన వర్గాల సముద్ధరణకు ఆయన కృషి చేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సీపీఐ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నిబద్ధత కలిగిన నేత..

కామ్రేడ్ సురవరం మరణం మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబానికి, మిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నిబద్ధత కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరమని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.

తనదైన ప్రత్యేక ముద్ర వేశారు: వైఎస్ జగన్

సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన ఆయన ప్రముఖ వామపక్షనేతగా గుర్తింపు పొందారని, ఏ పదవిలో ఉన్నా తనదైన ప్రత్యేక ముద్ర వేశారని గుర్తు చేశారు. ఆయన మరణం రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు..



హైదరాబాద్: ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ (స్పీకర్ ప్రసాద్ కుమార్) నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలించి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది.బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. కోర్టు ప్రకారం వారందరికీ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ అందులో ఉందని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులు మాట్లాడి వివరణ ఇస్తానని చెప్పారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిసానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు.

# ధర్మస్థలి కేసులో ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తి అరెస్టు



మంగుళూరు: కర్నాటకలోని ధర్మస్థలి(ధర్మస్థల)లో గత రెండు దశాబ్ధాలుగా వందల సంఖ్య రేప్‌లు, మర్డర్‌లు జరిగాయని, వాళ్ల మృతదేహాల'ను పలు ప్రదేశాల్లో పాతి పెట్టిన ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తిని ఇవాళ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో విచారణ చేపడుతున్న సిట్ బృందం విచారణ కోసం అతన్ని అదుపులోకి తీసుకుంది. స్పెషనల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ చీఫ్ ప్రణబ్ మోహంతి ఆ ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తిని ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదుదారుడి పేరును అధికారులు వెల్లడించలేదు. అతను ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలు, డాక్యుమెంట్లకు పొంతన లేదని, అందుకే అతన్ని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో సిట్ బృందం తన దర్యాప్తు కొనసాగిస్తున్నది.అరెస్టు చేసిన వ్యక్తికి చెందిన ఓ మహిళా మీడియాతో మాట్లాడింది. ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తి తన భర్త అని ఆమె ఉంది. అయితే తన భర్త మంచివాడు కాదు అని, తనను, తన పిల్లలను వేధించేవాడు అని చెప్పిందామె. ధర్మస్థపై అతను ఇచ్చిన ఫిర్యాదు నిజం కాదు అని ఆమె తెలిపింది. డబ్బు కోసం అతను అలా చెప్పి ఉంటాడని వెల్లడించింది. 1999లో అతణ్ణి పెళ్లి చేసుకున్నాన'ని, ఏడేళ్లు కాపురం చేశామ'ని, తన'ను అతను కొట్టేవాడని, ఓ కుమార్తె, కొడుకు ఉన్నారని, ధర్మస్థలి ఆలయంలో అతను టాయిలెట్ స్వీపర్‌గా పనిచేసినట్లు ఆమె పాత్ర.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్..



ఉత్తరాఖండ్:ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ అయింది. చమోలీ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి ధాటిన తర్వాత భారీ వర్షం కురిసింది.దీంతో మెరుపు వరద పోటెత్తడంతో అనేక ఇళ్లను వరద ప్రవాహం ముంచెత్తింది. వెహికిల్స్ మొత్తం బురదలో కూరుకుపోయాయి. సగ్వారా గ్రామంలో ఓ యువతి శిథిలాల కింద కూరుకుపోయి ప్రాణాలు విడిచింది. ఆకస్మిక వరదల కారణంగా పలువురు గల్లంతైనట్లు సమాచారం.అయితే, సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఇక, నివాసాల్లో చిక్కుకుపోయిన స్థానికులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. స్థానిక అధికార యంత్రాంగంతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలంతా సురక్షితంగా ఉండాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్‌లో కొత్త టెన్షన్..



హైదరాబాద్, తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ వ్యూహాలతో సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.. అందులో భాగంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశంపై తాజాగా జరగనున్న పీఏసి సమావేశంలో క్లారిటీ ఇవ్వాలని డిసైడ్ అయింది.. లోకల్‌బాడీ ఎలక్షన్స్‌లో మెజార్టీ స్థానాలు దక్కించుకుని ఆధిపత్యం కొనసాగించాలని హస్తం పార్టీ పట్టుదలతో ఉంది. ఇంతకీ 42 శాతం బీసీ రిజర్వేషన్‌ని అధికార పార్టీ ఎలా అమలు చేయబోతుంది?. పీఏసి లో చర్చించి ఎలాంటి క్లారిటీ ఇవ్వబోతుంది?

తెలంగాణలో చర్చనీయాంశంగా మారిన 42 శాతం బీసీ రిజర్వేషన్

తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ వర్గాలతో పాటు సామాన్య ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన అంశం 42 శాతం బీసీ రిజర్వేషన్.. ఈ రిజర్వేషన్ అమలు చేసే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే అనేక సందర్భాలో చెప్పుకొచ్చారు. ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ని శాసనసభలో పెట్టి ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించింది. ఆ అంశాన్ని తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్ కి చట్టభద్దత కల్పించడానికి కేంద్రంపై వివిధ రకాలుగా ఒత్తిడి చేసింది. పార్లిమెంట్‌లో, బయటా పోరాటం చేసింది.

ప్రభుత్వ ఆర్డినెన్స్‌ను ఆమోదించని గవర్నర్

ఇటీవలే ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదిక గా కాంగ్రెస్ ధర్నా కూడా చెప్పటింది. ఇంతే కాకుండా ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని భావించింది. ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించింది. కానీ గవర్నర్ సదరు ఆర్డినేన్స్‌ని ఆమోదించలేదు. .ఆ క్రమంలో పార్టీ, ప్రభుత్వం తమ వద్ద ఉన్న చివరి అస్త్రం తో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళడానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

రిజర్వేషన్‌పై కోర్టు గడప ఎక్కితే స్టే వచ్చే అవకాశం

జీవో ద్వారా కుడా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలకు వెళ్ళొచ్చు కానీ ఎవరైనా కోర్టు గడప తొక్కితే స్టే ఇచ్చే అవకాశం ఉంటుంది. ఇలా జరిగితే హస్తం పార్టీ ఇన్ని రోజులు బీసీ ల గురించి చేసింది పక్కకు పోయి చిత్తశుద్ధి లేదనే అంశం హై లైట్ అయ్యే అవకాశం ఉంటుంది. దింతో బద్నామ్ అయ్యే ఛాన్స్ ఎక్కువ. ఇక ఒకవైపు కోర్టు సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్డర్ ఇచ్చింది. కోర్టు తీర్పు కి అనుగుణంగా ఎన్నికలకు వెళ్తామని అధికార హస్తం పార్టీ చెప్తుంది. దీంతో ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజకీయ వ్యవహారాల కమిటి సమావేశం నిర్వహించడానికి సిద్ధమైంది పార్టీ.

పీఏసీ మీటింగ్లో రిజర్వేషన్లపై క్లారిటీ వస్తుందా?

పీఏసి కమిటి లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశంపై ఒక క్లారిటీ ఇచ్చేందుకు సిద్ధమైన్నట్లు సమాచారం. కోర్టు ఇచ్చిన గడువు లోపు ఎన్నికలు నిర్వహించాలి అంటే ఇక పార్టీ పరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చి వెళ్ళాల్సిందే వేరే ఆప్షన్ కూడా కనిపించడం లేదు. ఒకవేళ కోర్టు నుండి ఇంక సమయం తీసుకుందాం అన్నా కేంద్రం దాన్ని తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చి అమలు చేస్తుందని కానీ. లేక గవర్నర్ ఆర్డినేన్స్ బిల్లు పాస్ చేస్తారనే నమ్మకం లేదు.. ఇక జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్తే స్టే వస్తే పార్టీ చేసిన కష్టమంతా బూడిద పాలవుతుంది.ఇక మిగిలిన ఆప్షన్ ఒక్కటే బీజేపీని దోషి గా చూపిస్తూ%% బీఆర్ఎస్ కి చిత్తశుద్ధి లేదని చెప్తూ.. మేము పార్టీ పరంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని రెండు పార్టీ లను ఇరకటం లో పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని పార్టీ, ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. మరి స్థానిక సంస్థల ఎన్నికలో బీసీ రిజర్వేషన్ పై ఈ పీఏసి లోనైనా క్లారిటీ వస్తుందా..! లేక కోర్టు నుండి మరింత సమయం తీసుకొని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్ట పరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయించి ఎన్నికలకు వెళ్తుందో చూడాలి.

# భారత్‌లో అమెరికా రాయబారిగా ట్రంప్ సన్నిహితుడు..



వాషింగ్టన్: భారత్‌పై విధించిన 50 శాతం సుంకాలు మరో నాలుగు రోజుల్లో అమలులోకి రానున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్‌లో అమెరికా రాయబారిని ఆకస్మికంగా మార్చేశారు. వైట్‌హౌస్‌లో తనకు అత్యంత సన్నిహితుడు, పర్సనల్ డైరెక్టర్‌గా ఉన్న సెర్గియో గోర్‌ను న్యూఢిల్లీలో నూతన రాయబారిగా సెర్గియో గోర్ నియమిస్తున్నట్లు ట్రూత్ వేదికగా ప్రకటించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య యుద్ధం నెలకొనడం, భారీ టారీఫ్‌ల నేపథ్యంలో రష్యాకు భారత్ మరింత దగ్గరవుతున్న తరుణంలో ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం కీలకంగా మారింది.'భారత్‌లో అమెరికా నూతన రాయబారిగా సెర్గియో గోర్‌ను నియమిస్తున్నాను. దక్షిణ, మధ్య ఆసియా ప్రత్యేక రాయబారిగానూ విధులు నిర్వహించనున్నారు. సెర్గియో, అతని టీమ్ చాలా తక్కువ సమయంలోనే తమని తాము దేశభక్తులుగా భావించుకునే 4 వేల మందిని నియమించుకున్నారు. తద్వారా తమ ఫెడరల్ ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీల్లోని 95 శాతం ఉద్యోగాలను భర్తీ చేశారు. భారత్‌కు వెళ్లేంతవరకు సెర్గియా ప్రస్తుతం వైట్‌హౌస్‌లో తన పాత విధులను నిర్వహిస్తారు.సెర్గియో తనకు అత్యంత సన్నిహితునిగా ఉన్నారని, చాలా ఏండ్లుగా తనకు మద్దతుగా ఉన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో తాన గెలుపు కోసం ఎంతోకృషి చేశారు. అమెరికా అధ్యక్ష సిబ్బందిగా సెర్గియో పాత్ర చాలా కీలకమైనది. నా బెస్ట్ సెల్లింగ్ పుస్తకాలను పబ్లిష్ చేశారు. మా ఉద్యమానికి మద్దతుగా నిలిచిన వాటిలో ఒకటైన సూపర్ ఫ్యాక్స్‌ను నడిపారు. తాను పాలనలోకి అడుగుపెట్టాక ఎన్నో మంచి పనులు చేశారు. అమెరికా అధ్యక్ష సిబ్బంది డైరెక్టర్‌గా అతని పాత్ర ఎంతో కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన దేశంలో అమెరికా ఎజెండాను పూర్తి చేసేందుకు సెర్గియో తోడ్పడతారు. ఆయన గొప్ప రాయబారి అవుతారు. అతడికి నా అభినందనలు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ప్రధాని మోదీపై అభ్యంతరకర పోస్ట్.. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు



పాట్నా: ఆర్జేడీ నేత, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ (తేజశ్వి యాదవ్)పై మహారాష్ట్ర (మహారాష్ట్ర)లో కేసు నమోదైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (పీఎం మోదీ)పై అభ్యంతరకరమైన పోస్ట్ పెట్టారన్న ఆరోపణలతో పోలీసులు తేజస్వీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు (తేజశ్వి యాదవ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు).బీహార్ గయా జిల్లాలో ఇటీవలే ప్రధాని మోదీని కలిసిన విషయం తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా ప్రధానిని ఉద్దేశించి తేజస్వీ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టు పెట్టారంటూ గడ్చిరోలికి (గడ్చిరోలి) చెందిన బీజేపీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. తేజస్వీపై పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

ఆజ్ గయా మేం లగేగీ ఝూఠ్ మరియు జుమలోం కి దుకాన్!

ప్రధానమంత్రి జీ, గయా మెన్ బినా హడ్డీ కి జుబాన్ సే ఆజ్ జూఠ్ మరియు రోజమాలు ఖడా కరేంగే లేకిన బిహార్ కే న్యాయప్రియ జనతా దశరథ్ మాంజీకి తరహ ఉనకే రణం ఇన్ విశాల్ పహాడోం కో తొడ దేగి.

# యూరియా కోసం వచ్చిన రైతుకు ఫిట్స్..



మహబూబ్‌నగర్: యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తోంది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ (మహబూబ్‌నగర్) పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్వయంగా ఆ రైతును అంబులోకి ఎక్కించారు.


## సంపాదకీయం

ఆదివారం 24-08-2025

# సమాఖ్య వ్యవస్థకు తూట్లు!

రాజకీయ అవినీతిని అంతం చేయటానికి, దేశంలో రాజ్యాంగ నైతికతను నెలకొల్పటానికి అని చెబుతూ లోక్‌సభలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, అందుకు సంబంధించిన మరో రెండు బిల్లులపై దేశవ్యాప్తంగా సకారణంగానే నిరసనలు వ్యక్త మవుతున్నాయి. లోక్‌సభలో అయితే తీవ్ర వాగ్వివాదాలు, పరస్పర ఆరోపణలు వెల్లువెత్తాయి. బిల్లు ప్రవేశపెట్టిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తొలి వరస నుంచి మూడో వరసకు వెళ్లి ప్రసంగించాల్సి వచ్చిందంటే... ఆయనకు రక్షణ వలయంగా పార్లమెంటరీ భద్రత సేవలో ఉండే 12 మంది గార్డులు మోహరించాల్సి వచ్చిందంటే... బిల్లు ప్రతులు చించి పడేశారంటే... సభలో ఆగ్రహావేశాలు ఏ స్థాయిలో ఉన్నాయెా అర్థం చేసుకోవచ్చు. ప్రధాని మొదలుకొని ముఖ్యమంత్రులూ, మంత్రులూ అవినీతి ఆరోపణలపై అరెస్టయి, 30 రోజుల్లోగా బెయిల్‌పై విడుదల కాని పక్షంలో వెనువెంటనే పదవుల నుంచి తప్పించేందుకు ఉద్దేశించామని చెబుతున్న ఈ బిల్లులు చట్టాలైతే ప్రకటిత లక్ష్యాలను నిజంగా నెరవేరుస్తాయా అన్నది ప్రశ్నార్థకం. ఏ వ్యవస్థలోనైనా నేర న్యాయచట్టాలు పాలకుల అధికారాన్నీ, వారి రాజకీయ స్వప్రయోజనాలనూ ప్రతిఫలించినంతగా... న్యాయాన్ని ప్రతిబింబించవు. ఆచరణ సంగతి చెప్పనవసరమే లేదు. ఎక్కడి దాకానో ఎందుకు, ఆంధ్రప్రదేశ్‌లో తమ ఎన్డీయే కూటమి పాలన ప్రత్యర్థుల్ని వెంటాడి వేటాడి వేధిస్తున్న వైనం, తప్పుడు కేసులు బనాయిస్తున్న తీరు తెలియదా? కేవలం నిందగా, రుజువుకాని నేరంగా, ఒక ఆరోపణగా మాత్రమే ఉన్న దశలో బెయిల్ రాలేదన్న కారణంగా పదవులకు అనర్హులవుతారని చెప్పడం అంటే ప్రజల దృష్టిలో వారిని శాశ్వతంగా నేరం చేసిన వారుగా ముద్ర వేయటమే అవుతుంది. నేరం చేశారో లేదో తేలకుండా, శిక్షేమీ పడకుండా... విచారణ ప్రక్రియ దానికదే శిక్షగా మారటం మన దేశంలో కళ్లముందు కనబడుతున్న సత్యం. ఈ విషయంలో సీబీఐ, ఈడీ సంస్థలు అనేకసార్లు న్యాయస్థానాలతో చీవాట్లు తింటున్న వైనం తెలియంది కాదు. అలాంటపుడు ఈ సవరణ ద్వారా రాజ్యాంగాన్నే ఆయుధంగా మార్చాలని చూడటం ఎవరి ప్రయోజనాల కోసం?ఈ బిల్లులు కొందరంటున్నట్టు త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇప్పుడున్న ‘వోట్ చోరీ’ నినాదాన్ని వెనక్కినెట్టి ‘అవినీతి నిర్మూలన’ ఎజెండాను అగ్రభాగాన నిలబెట్టి తాము మాత్రమే సచ్ఛీలురమనీ, ప్రత్యర్థులంతా అవినీతిపరులనీ ముద్రేయటానికా? నిజమే కావొచ్చు. ఆ మాటెలావున్నా ఇది దేశ ఫెడరల్ వ్యవస్థ అమరికను తీవ్రంగా దెబ్బ తీస్తుంది. రాష్ట్రాల్లో ఎన్డీఏ యేతర పక్షాల ప్రభుత్వాలను ఎన్నికల ముందు పడగొట్టడానికి ఈ చట్టాలను ఎడాపెడా దుర్వినియోగం చేసే వీలుంది. న్యాయసమీక్షకు అవకాశం ఉందనేది అర్థరహిత తర్కం. పెండింగ్ కేసులతో సతమతమవుతున్న న్యాయస్థానాల్లో కేసుల విచారణ పూర్తికావటానికి ఎంత సమయం పడుతున్నదో అందరికీ తెలుసు. సారాంశంలో నేరం రుజువయ్యేవరకూ ప్రతి ఒక్కరినీ నిర్దోషిగా పరిగణించాలన్న న్యాయశాస్త్ర సిద్ధాంతానికి ఇది తూట్లు పొడుస్తోంది.అవినీతి ప్రక్షాళనకు తొలి అడుగు వేయదల్చుకుంటే ముందు సీబీఐ, ఈడీ వంటి సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తినీయాలి. ఆ సంస్థల విశ్వసనీయతను పెంచాలి. అందుకోసం ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం చేసిందేమిటి? యూపీఏ హయాంలో సీబీఐకి ‘కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్’ అనే ముద్రపడింది. సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానమే ‘పంజరంలో చిలుక’గా సంస్థను అభివర్ణించింది. గత పదకొండేళ్ల పాలనలో ఈ అపప్రథను తొలగించటానికి తీసుకున్న చర్యలేమిటో ఎన్డీఏ చెప్పగలదా? మొన్న మే నెలలో తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్‌పై ఈడీ దాడి చేసిన కేసులో ఆ సంస్థ అన్ని హద్దుల్నీ ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కటువుగా వ్యాఖ్యానించారు. నాలుగు నెలల క్రితం కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి రాజ్యసభలో వెల్లడించిన గణాంకాలు దిగ్భ్రాంతిపరుస్తాయి. గత పదేళ్లలో ఈడీ 193 మంది రాజకీయ నాయకులపై కేసులు నమోదు చేయగా, వారిలో కేవలం ఇద్దరికి శిక్ష పడింది. ఆప్ సర్కారులో మంత్రిగా ఉండి అరెస్టయిన సత్యేంద్ర జైన్‌పై సీబీఐ నాలుగేళ్లు దర్యాప్తు జరిపి చివరకు అంతా సవ్యంగానే ఉన్నట్టు తేల్చి కేసును మూసేస్తున్నట్టు న్యాయస్థానానికి తెలిపింది. కానీ ఈలోగా ఆయన ఏడాదిన్నరపాటు జైల్లో మగ్గాల్సి వచ్చింది. అవినీతిని వ్యతిరేకించటమూ, ఈ బిల్లుల్ని సమర్థించటమూ ఒకటి కాదు. పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీ లేకుండా ఈ బిల్లులు తీసుకురావటం గమనిస్తే ఇది కేవలం విపక్షాలను అవినీతిపరులుగా ముద్రేయటానికే అని అర్థమవుతుంది. పాలకులెవరైనా దుర్వినియోగానికి విస్తృతంగా అవకాశమున్న ఈ బిల్లుల్ని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి (జేపీసీకి) పంపటం కాదు... పూర్తిగా వెనక్కి తీసుకోవాలి.

# ‘డేంజర్ జోన్’లో! ఆ ఏడుగురు విపక్ష సీఎంలు




న్యూఢిల్లీ : తీవ్ర అభియోగాలపై అరెస్టయి, 30 రోజుల పాటు జైల్లో ఉంటే ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులను 31వ రోజున అనర్హులుగా ప్రకటించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బుధవారం లోక్‌సభకు సమర్పించిన విషయం తెలిసిందే. ఈ బిల్లు కనుక చట్టం రూపందాల్చితే.. ఇప్పుడు ఉన్న ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో 42 శాతం మంది డేంజర్ జోన్‌లో ఉన్నట్టేనని తెలుస్తున్నది. వీరిపై తీవ్రమైన నేర అభియోగాలు ఉన్నాయి. ముఖ్యమంత్రులను ఇష్టారాజ్యంగా తొలగించి, ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను అస్థిరపర్చేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అసలు ఈ బిల్లు పరిధిలోకి వచ్చే ముఖ్యమంత్రుల వివరాలను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్.. ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా క్రోడీకరించింది. అభియోగాలు రుజువు కాకముందే ముఖ్యమంత్రి, మంత్రులను బర్తరఫ్ చేసేందుకు అధికారాలు కలిగి ఉన్న బిల్లు.. అత్యంత ప్రమాదకరమైనదని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒక విధంగా హిట్లర్ తరహా పాలనను మోదీ సర్కారు తీసుకొస్తున్నదని, దేశంలో పోలీసు రాజ్యాన్ని స్థాపించే ప్రయత్నాల్లో ఉన్నదని బిల్లు ప్రవేశపెట్టిన రోజే ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.నేటి బిల్లు రేపు చట్టంగా మారితే ఏం జరుగుతోంది? అనే అంశంపై ఇప్టు నేత ప్రసాద్ దీనిపై రెండే రెండు వాక్యాల్లో స్పందించారు. ‘క్రిమినల్ కేసులలో జైలుకెళ్ళి బెయిలు రాకుండా రిమాండ్ లో ముప్పై రోజులు దాటిన ముఖ్యమంత్రులు సహా మంత్రులు పదవులను కోల్పోవడం థియరీ. గద్దె దింపాలనుకున్న ముఖ్యమంత్రి సహా మంత్రులను అక్రమ కేసుల్లో కేంద్రం జైలుకు పంపి ముప్పై రోజులు బెయిలు రాకుండా నిర్భంధంలో ఉంచడం ప్రాక్టీస్. ఇది నేటి ప్రకటిత థియరీ.. అది రేపటి అప్రకటిత ప్రాక్టీస్’ అని వ్యాఖ్యానించారు.దేశంలో మొత్తం 31 మంది ముఖ్యమంత్రులు ఉండగా.. వారిలో 13 మందిపై తీవ్ర నేరారోపణలు ఉన్నాయని ఏడీఆర్ 2024 డిసెంబర్‌లో సిద్ధం చేసిన నివేదిక పేర్కొంటున్నది. వారిలో పది మంది హత్యాయత్నం, అపహరణ, లంచం, నేరపూరిత చర్యలు వంటి తీవ్ర అభియోగాలను ఎదుర్కొంటున్నారు. ఆ పదిమందిలో కూడా చూస్తే ఏడుగురు ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు ఉంటే.. ఇద్దరు బీజేపీ మిత్రపక్షాల సీఎంలు, ఒకరు బీజేపీ ముఖ్యమంత్రి ఉన్నారు. ముఖ్యమంత్రినే తీసుకుంటే.. కేంద్ర ప్రతిపాదిస్తున్న బిల్లు ప్రకారం.. ఒక ముఖ్యమంత్రిపై కేసు పెట్టి జైలుకు పంపించి, 30 రోజుల పాటు బయటకు రాకుండా చూడగలిగితే.. ఆటోమేటిక్‌గా ఆయన పదవీచ్యుతుడు అవుతాడు. రాజకీయ దురుద్దేశంతో ఈ చర్యకు పాల్పడితే కచ్చితంగా 30 రోజులకుపైగానే ఉంచుతారనడంలో సందేహం లేదు. ఈ సమయంలో ఆ పార్టీలో అంతర్గత సమస్యలు తలెత్తడమో, లేదా కొంతమందిని ఈలోపే చేరదీసి.. వేరు కుంపటి పెట్టించడమో లేదా తిరుగుబాటు లేవదీయించడమో అధికార పక్షాలకు పెద్ద కష్టమేమీ కాదు. భారతదేశంలోనే అనేక పార్టీల్లో చీలికలు, తిరుగుబాట్లకు దారి తీసిన పరిణామాలు, వాటి వెనుక నేపథ్యాలు ప్రజలకు తెలియందేమీ కాదు. కాకపోతే.. ఇప్పుడు ఈ బిల్లు ద్వారా ఇది బహిరంగంగా, చట్టప్రకారం సాగిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీని ప్రకారం చూసినప్పుడు ఏడుగురు ప్రతిపక్ష సీఎంలు తక్షణం ఈ డేంజర్ జోన్ పరిధిలోకి వస్తున్నారు. వీరిపై ఐదేళ్లకు మించి జైలు శిక్ష పడేందుకు అవకాశం ఉన్న కేసులు సహా వివిధ రకాల కేసులు ఉన్నాయి. వీటిలో ఏ ఒక్క కేసును అధికార పక్షం పట్టుకున్నా.. ఆ రాష్ట్ర ప్రభుత్వం అస్థిరమవుతుందని విశ్లేషకులు అంటున్నారు.ఇదీ వారి జాబితాబీ బ్రాకెట్‌లో వారిపై ఉన్న కేసుల సంఖ్య

**ఎనుముల రేవంత్‌రెడ్డి,**

కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మొత్తం 89 కేసులు ఉన్నాయి. వాటిలో 72 కేసులు తీవ్రమైనవి. అన్నింటికంటే ప్రధానమైనది ఓటుకు నోటు కేసు. ఈ కేసులో కొంతకాలం ఆయన జైల్లో ఉండి వచ్చారు కూడా. నేరపూరిత చర్యలు, రెండు వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం, బహిరంగ దుష్ప్రవర్తన, తప్పుడు అకౌంట్లు వంటి పలు అభియోగాలపై ఇతర కేసులు నమోదయ్యాయి.

**ఎంకే స్టాలిన్**

ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై మొత్తం 47 కేసులు ఉన్నాయి. అందులో తీవ్రమైన అభియోగాల కింద నమోదైన కేసులు 11 ఉన్నాయి.

**నారా చంద్రబాబు నాయుడు**

తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై 19 కేసులు ఉన్నాయి. ఇందులో కొన్ని తీవ్ర అభియోగాల ఆధారంగా నమోదైన కేసులు కూడా ఉన్నాయి.

**సిద్ధరామయ్య..**

కాంగ్రెస్ పార్టీకి చెందిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై మొత్తం 13 కేసులు ఉండగా.. అందులో తీవ్ర అభియోగాల కింద ఆరు కేసులు నమోదయ్యాయి.

**హేమంత్ సోరెన్**

జార?ండ్ ముక్తి మోర్చా అధినేత, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌పై మొత్తం ఐదు కేసులు ఉన్నాయి. ఈ కేసులలో తీవ్రమైన ఐపీసీ అభియోగాలు ఏడు ఉన్నాయి.

**దేవేంద్ర ఫడ్నవీస్**

బీజేపీకి చెందిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై మొత్తం నాలుగు కేసులు ఉండగా.. అందులో తీవ్రమైన ఐపీసీ సెక్షన్ల కింద రెండు కేసులు నమోదయ్యాయి.

**సుఖ్వీందర్ సింగ్**

కాంగ్రెస్ పార్టీకి చెందిన హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌పై నాలుగు కేసులు ఉన్నాయి. అందులో ఒకటి తీవ్రమైన ఐపీసీ సెక్షన్ కింద ఒక కేసు ఉన్నది.

**పినరయి విజయన్**

సీపీఎంకు చెందిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై రెండు కేసులు ఉండగా.. అందులో తీవ్రమైన ఐపీసీ సెక్షన్లు రెండు ఉన్నాయి.

**పీఎస్ తమాంగ్**

సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కేఎం)కు చెందిన సిక్కిం ముఖ్యమంత్రి పీఎస్ తమాంగ్‌పై ఒక కేసు ఉన్నది. ఈ ఒక్క కేసు కూడా తీవ్రమైన ఐపీసీ సెక్షన్ కింద నమోదైనది.

**భగవంత్ సింగ్ మాన్**

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్‌పై ఒక కేసు ఉండగా అది కూడా తీవ్రమైన ఐపీసీ సెక్షన్ల కింద నమోదైనది కావడం గమనార్హం.

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

హైదరాబాద్,మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది’ అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు.

# రివ్యూకు తగిన కారణాలు లేవు!



న్యూఢిల్లీ, తెలంగాణలో ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాజ్యాంగ కోర్టుల న్యాయమూర్తులు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపును రద్దు చేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి సమీక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. సమీక్షించడానికి తగిన కారణాలేవీ కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తూ తీర్పు వెల్లడించింది. భూకేటాయింపులపై కొన్ని విధివిధానాలను నిర్ణయిస్తూ 2010లో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వివిధ వర్గాలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గతేడాది నవంబర్ 25న సీజేఐ, జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం భూముల కేటాయింపు జీవోనే కొట్టేసింది. ఈ నేపథ్యంలో అన్నిపక్షాలు సుప్రీంకోర్టులో సమీక్ష పిటిషన్‌ను దాఖలు చేశాయి. గురువారం జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. కరుణ, సమానత్వం ఆధారంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అభ్యర్థించారు. కోర్టు సముచితమని భావించిన మార్కెట్ రేట్లను చెల్లించడానికి కూడా సుముఖంగా ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులతో సమానంగా జర్నలిస్టులను పరిగణించడం సరికాదని, జర్నలిస్టులకు నామమాత్రపు జీతాలున్నాయని, పెన్షన్ ప్రయోజనాలు లేవని జర్నలిస్టుల తరఫు న్యాయవాది గుర్తు చేశారు. తీర్పును రివ్యూ చేయడానికి తమకు ఎలాంటి కారణాలు కనిపించడం లేదని చెబుతూ పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది.

**జర్నలిస్టులకు ఇండ్లు కట్టించి ఇస్తాం: బండి సంజయ్**

సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టులెవరూ బాధపడొద్దని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ నిపుణులతో ముందుగానే చర్చించి జర్నలిస్టులందరికీ ఇండ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కకపోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవకాశవాద రాజకీయాలే కారణమని చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడం దురదృష్టకరమని, ఇది ముమ్మాటికీ కాంగ్రెస్, బీఆర్ఎసల వైఫల్యమేనని చెప్పారు. చాలీచాలని జీతాలతో అద్దె ఇండ్లలో నివసిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులకు అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోకపోతే ఆ బాధ్యత బీజేపీ తీసుకుంటుందని చెప్పారు.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

హైదరాబాద్,ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు- ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎలో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగుల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

న్యూఢిల్లీ, పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అం శంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

### పిఠాపురంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

కాకినాడ,పిఠాపురం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. పాదగయ పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 మంది మహిళలకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చీరలు పంపారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు చీర, కుంకుమ కిట్లను పంపిణీ చేశారు.జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.

# రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

న్యూఢిల్లీ,ఆగస్ట్22: బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

## మానుకోకుంటే ప్రజలే ఛీ కొడతారు

అమరావతి, అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం మానుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే ప్రజలు ఛీత్కరించుకుంటారని అన్నారు. కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని నారాయణ అన్నారు.

# బిల్లు...కోపంతో ?

న్యూఢిల్లీ,30 రోజులలో జైలుట. ఇదే ఇపుడు దేశంలో హాట్ టాపిక్. జైలుకు వెళ్ళారా పదవి హుష్ కాకీ అయిపోతుంది. ఎన్నో మెట్లు ఎక్కి వచ్చిన సింహాసనం కాస్తా దెబ్బకు చేజారుతుంది. దాంతో రాజకీయ జీవులలో ఆందోళన అయితే అధికంగా ఉంది. ఒక విధంగా ఈ బిల్లు అటు అధికార పక్షంలోనూ భారీ చర్చకు దారి తీస్తోంది. ఇదేమిటి ఈ బిల్లు అని అనుకుంటున్నారు. విపక్షం అయితే బీజేపీ మీద మండిపోతోంది. బుధవారం బిల్లుని లోక్ సభలో కేంద్ర మంత్రి ప్రవేశపెట్టినప్పుడు విపక్ష సభ్యుల ఆగ్రహాలు ఏ విధంగా ఉన్నాయో అంతా చూశారు.

మూలాధారం ఆయనేనా :

ఈ బిల్లుని ప్రవేశపెడుతున్నపుడు ఎంతో కొంత వివాదం అవుతుందని బీజేపీ పెద్దలు తలచి ఉండొచ్చు కానీ మరీ రాద్ధాంతం జరుగుతుందని అసలు ఊహించకపోవచ్చు అంటున్నారు. కానీ జరిగిన తీరు వేరేగా ఉంది. అందుకే జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించింది. అయితే ఈ బిల్లు తాలూకా వేడి వాడి కొనసాగుతూనే ఉంది. ఇక ఈ బిల్లు మంచిదని కేంద్ర మంత్రి చెబుతూ ఒక ప్రెస్ మీట్ నే నిర్వహించారు. అందులో ఆయన చెప్పినది ఏంటంటే ఢిల్లీఇ సీఎం గా పాలించిన అరవింద్ కేజ్రీవాల్ వంటి వారి వల్లనే బిల్లు అన్నది. అయితే ఇది ఆయన పరోక్షంగానే ప్రస్తావించినా ఆయన గత ఏడాది వ్యవహరించిన తీరు వల్లనే ఈ బిల్లు పుట్టింది అన్నది అర్ధం చేసుకోవాల్సి ఉంది అంటున్నారు.

జైలు నుంచి పాలిస్తారా :

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆనాడు ఉన్న అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి ఆరు నెలల పాటు పాలించారు అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు ఆయన మీద లిక్కర్ స్కాం లో అన్ని ఆధారాలు చూసి కోర్టు ఆయనను జైలుకు పంపించింది. అయితే నైతికతను ఆయన పాటించలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. జైలుకు వెళ్ళినా రాజీనామా చేయకుండా అక్కడికే అధికారులను రప్పించుకుని మీటింగులు పెట్టారని అలా ఆయన జైలు నుంచి పాలించి రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేశారు అని దుయ్యబెట్టారు. ఇక తమిళనాడులో సెంథిల్ అనే ఒక డీఎంకే మంత్రి కూడా అరెస్టు అయి జైలుకి వెళ్ళినా తన పదవికి రాజీనామా చేయలేదని గుర్తు చేశారు కిషన్ రెడ్డి.


వారంతా రాజీనామా చేశారు :

ఇక తమ పార్టీకి చెందిన లాల్ కృష్ణ అద్వానీ మీద 1996లో హవాలా కేసు విషయంలో ఆరోపణలు వస్తే ఆయన తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తిరిగి కోర్టు పరంగా ఆయనకు ఊరట దక్కిన తరువాతనే 1998లో పోటీ చేసారని కిషన్ రెడ్డి చెబుతున్నారు. అంతే కాకుండా 2010 ప్రాంతంలో తమ నాయకుడు అమిత్ షా కూడా తన మీద ఆరోపణలు వస్తే మంత్రి పదవికి రాజీనామా చేసి జైలుకు వెళ్ళారని అన్నారు. ఆ ఆరోపణలు వీగిపోయిన తరువాతన ఆయన పోటీ చేశారు అని గుర్తు చేశారు. ఇలా బీజేపీ వారు నైతికంగా తమను తాము నిరూపించుకున్నారని అంటున్నారు.

అంబేద్కర్ ఊహించలేదు కానీ :

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఊహించలేదు కానీ లేకపోతే ఆనాడే ఇలాంటి చట్టం తీసుకుని వచ్చేవారు అని కిషన్ రెడ్డి అంటున్నారు. జైలు నుంచి పాలించడమేంటి అని ఆయన తప్పుపట్టారు. అప్పటికీ ఇప్పటికీ నేతలు నైతిక ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఈ తరహా బిల్లులు అవసరం పడుతున్నాయని చెప్పుకొచ్చి పూర్తిగా సమర్ధించుకున్నారు. ఇంకో వైపు చూస్తే ఈ బిల్లు పట్ల కాంగ్రెస్ కి ఎందుకు అక్కసు ఆగ్రహం అని కిషన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.వారు అసలు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు అని నిలదీశారు. నిజానికి ఏ ఒక్క పార్టీ మీద కానీ వ్యక్తుల మీద కానీ దృష్టి పెట్టి ఈ బిల్లుని తీసుకుని రాలేదని ఆయన అన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యేల అతి.. బాబు ఆగ్రహం!



అమరావతి,తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరుగా చెబుతుంటారు. అధినేత చంద్రబాబు కనుసైగలతో పార్టీ నడుస్తుంటుంది. అందరిదీ ఒకే లైన్. కానీ ఇప్పుడు మాత్రం ఎవరి లైన్ వారిదే అన్నట్లుగా కొందరు తెలుగుదేశం మ్మెల్యేలు వ్యవహరిస్తుండడం టీడీపీ హైకమాండ్ కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎమ్మెల్యేలు ఎక్కువగా ఉన్నా సమస్యలు వస్తాయనడానికి ఇదే ఎగ్జాంపుల్ కావొచ్చు. గత ఎన్నికల్లో తెలుగుదేశం 144 సీట్లలో పోటీ చేస్తే 135 స్థానాలలో గెలిచింది. అంత పెద్ద స్ట్రైక్ రేట్ తెలుగుదేశం పార్టీకి వచ్చింది. అయితే ఇంతమందిని మెయింటేన్ చేయడం వీలు కావట్లేదా? లేదంటే భారీ మెజార్టీ ఉందన్న ధీమా అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో కనిపిస్తోందా? ఓవైపు కూటమి ఇమేజ్ ను పెంచడం కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పని చేస్తున్నారు. ఇంకోవైపు డ్యామేజ్ చేయడంలో టీడీపీ ఎమ్మెల్యేలు దూసుకువెళు న్నారన్న చర్చ జరుగుతోంది. దారి తప్పుతున్న వారందరికీ సెట్ రైట్ చేసే ప్రోగ్రామింగ్ ను సీఎం చంద్రబాబు రెడీ చేయాల్సిన టైం వచ్చేసిందా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి. పార్టీలో ఈయన సీనియర్ లీడర్. మొన్నటిదాకా పెద్దగా వివాదాల జోలికి వెళ్లని బుడ్డా లేటెస్ట్ గా వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్నటికి మొన్న తన అనుమతి లేకుండా తన సెగ్మెంట్ లో కార్యక్రమాలు నిర్వహించారంటూ పార్టీ ఎంపీ శబరి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి విషయంలో ఘాటుగా రియాక్ట్ అయ్యారు. కొందరు అనుచరులు ఏరాసు ఇంటిపై దాడి కూడా చేశారు. ఆ పంచాయితీ చంద్రబాబు దగ్గరకు చేరింది. అది చల్లారక ముందే లేటెస్ట్ గా శ్రీశైలం నల్లమల ఫారెస్ట్ లో అటవీ శాఖ సిబ్బందిపై బుడ్డా చేయి చేసుకోవడం పెను వివాదంగా మారింది. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమే అని వార్నింగ్ ఇచ్చారు. బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్నట్లుగానే కేసు ఫైల్ అయింది. ఇక అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్. గొడవేంటంటే.. జూనియర్ ఎన్టీఆర్ ను నోటికొచ్చినట్లు మాట్లాడారన్నది అభియోగం. 3 నిమిషాల 8 సెకన్లు ఉన్న ఆడియో రికార్డింగ్ చుట్టూ ఏపీలో పెను దుమారమే చెలరేగింది. వార్ 2 సినిమా బెనిఫిట్ షోలకు అనంతపురంలో పర్మిషన్లు లేవని, ఆపించేస్తున్ననట్లు ఎమ్మెల్యే చెప్పడం, పర్మిషన్లు ఉన్నాయని ఎన్టీఆర్ అభిమాన సంఘం నేత ధనుంజయనాయుడు అంటున్నట్టు, ఆ తర్వాత ఎమ్మెల్యే అభ్యంతరకర కామెంట్స్ చేసినట్లు ఆ ఆడియోలో వినిపించింది. అంతే ఎన్టీఆర్ అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దగ్గుపాటి ప్రసాద్ కార్యాలయం ముందు నిరసనలు చేపట్టి, ఎమ్మెల్యే ఫ్లెక్సీలను చించేశారు. ఇది అనంతపురానికే పరిమితం కాలేదు. విజయవాడ, తిరుపతి, నెల్లూరుకూ పాకింది. దీనిపై రియాక్ట్ అయిన దగ్గుపాటి, ఆ ఆడియోలో వాయిస్ తనది కాదని, ఏఐ అని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఫేక్ ఆడియో సృష్టించారని వాదించారు. తాను నందమూరి, నారా కుటుంబాల అభిమానినని, ఎన్టీఆర్ అభిమానుల భావోద్వేగాలను గాయపరిచినట్లయితే క్షమాపణలు చెబుతున్నానని వీడియో రిలీజ్ చేశారు. అయినా సరే అభిమానుల ఆగ్రహం తగ్గలేదు. నిజానికి అనంతపురం అర్బన్ లో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో దగ్గుపాటి ప్రసాద్ కు చాలా కాలంగా అంతర్గత విభేధాలు ఉన్నాయి. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం, సవాళ్లు విసురుకోవడం గతంలోనూ జరిగాయి. దమ్ముంటే రాజీనామా చేసి రా... ఎవరు గెలుస్తారో చూద్దాం అని ప్రభాకర్ చౌదరి ఇప్పటికే సవాల్ చేశారు. ఇన్ని గొడవల మధ్యలో ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ పై ఆడియో ఇష్యూ ప్రసాద్ మెడకు చుట్టుకుంది. ఈ మ్యాటర్ అటు పార్టీ పరంగా, సామాజికపరంగా సున్నితమైంది కావడంతో చంద్రబాబు సీరియస్ అయ్యారు కూడా. లేనిపోని వివాదాలు ఎందుకు క్రియేట్ చేసుకుంటున్నారని చివాట్లు పెట్టారంట. ఇక ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా ఇటీవల ఓ వివాదంలో చిక్కుకున్నారు. ఆయన కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ కు అర్ధరాత్రి వీడియో కాల్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వీడియో కాల్‌కు సంబంధించిన క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పొలిటికల్ గా చర్చనీయాంశంగా మారింది. అయితే కూన రవికుమార్ ఈ ఆరోపణలను ఖండించారు. తాను అర్ధరాత్రి కాల్ చేయలేదని, ఆ కాల్‌లో ప్రిన్సిపాల్‌తో పాటు మరికొందరు ఉన్నారని, తనపై అసత్య ప్రచారం జరుగుతోందని వాదించారు. పరువు నష్టం దావా వేస్తానన్నారు. ఈ ఎపిసోడ్ కూడా రకరకాల మలుపులు తిరుగుతోంది. గుంటూరు ఈస్ట్ టీడీపీ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్. ఓ మహిళతో వీడియో కాల్‌లో మాట్లాడిన సీన్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇవి మార్ఫింగ్ వీడియోలు అని క్లారిటీ ఇచ్చుకున్నా.. ఈ ఘటనపై విమర్శలు రావడంతో టీడీపీ హైకమాండ్ ఫోకస్ పెట్టింది. అటు నెల్లూరుకు చెందిన రౌడీ షీటర్ శ్రీకాంత్ పెరోల్ విషయంలో కీ రోల్ పోషించారన్న మ్యాటర్ లో నెల్లూరు జిల్లాకు చెందిన సీనియర్ మోస్ట్ నేత, మరో ఎమ్మెల్యే ఇరుక్కున్నారు. తన తప్పేమీ లేదని ఒకరు వివరణ ఇచ్చుకుంటే మరో ఎమ్మెల్యే చుట్టూ హాట్ టాపిక్ నడుస్తోంది. ఇప్పుడు నెల్లూరు జిల్లా టీడీపీ నేతలంతా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. ఒక్కరూ మాట్లాడడం లేదు. సో ఈ ఘటనలు ఏపీలో, ముఖ్యంగా సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఎమ్మెల్యేల వ్యక్తిగత వివాదాలు కాస్తా పార్టీకి మైనస్ గా మారే పరిస్థితులు తీసుకొచ్చాయి. ఈ విషయంపై పార్టీ హైకమాండ్ కూడా సీరియస్ అయ్యింది. గురువారం (ఆగస్టు 21) కేబినెట్ భేటీకి కొద్ది ముందు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఏడుగురు ఎమ్మెల్యేల పేర్లు ప్రస్తావించి మరీ వారి పట్ల ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే హోంమంత్రి అనితను పెరోల్ ఆర్డర్లపై సంతకం చేసే ముందు ఒకటికి రెండు సార్లు చూసుకోవాలని కూడా సున్నితంగా మందలించారు. మరో వైపు పార్టీ ఇన్ చార్జ్ ల తీరు కూడా కొండకచో వివాదంగా మారుతోంది. మొత్తం మీద తెలుగుదేశం పార్టీలో కొందరు ఎమ్మెల్యేలు అతి చేస్తున్నారన్న విషయంలో పార్టీ హైకమాండ్ సీరియస్ గా ఉంది. తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవన్న హెచ్చరికలూ చేసింది.

# స్నేహం కాదది... పక్కా వ్యాపారం

సెంట్రల్ డెస్క్:ఇటీవల అమెరికా, పాకిస్థాన్‌లు చేరువవుతున్నాయి. పాక్ సైన్యాధిపతి ఆసిం మునీర్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విందు ఇవ్వడం, ఆ రెండు దేశాల నడు మ ఇంధన వాణిజ్య ఒప్పందం కుదరడం, అణుయుద్ధంపై మునీర్ వదరబోతు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు వరసగా చోటుచేసుకున్నా యి. అమెరికా, పాక్ సంబంధాల్లో వచ్చిన ఆకస్మిక మార్పుల వెనక ఎలాంటి ప్రయోజనాలు దాగి ఉన్నాయనేది కీలకం. చరిత్రను పరిశీలిస్తే భౌగోళిక–రాజకీయ ప్రాధాన్యాలు, అవసరాల కోసమే అగ్రరాజ్యం పాకిస్థాన్‌ను చేరదీసిందనే విషయం అర్థమవుతుంది. ఇస్లామాబాద్ సైతం తన ఆర్థిక, భద్రత అవసరాల కోసమే అమెరికాతో స్నేహాన్ని ప్రదర్శించిందనే సంగతీ తెలుస్తుంది. వ్యాపారం తరహాలో ఉండే ఇలాంటి సంబంధాలు దీర్ఘకాలం కొనసాగలేవు. అవసరాల మేరకు మారిపోతుంటాయి. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో దక్షిణాసియా, పశ్చిమాసియాల్లో సోవియట్ ప్రభావాన్ని అడ్డుకునే గోడగా పాక్‌ను అమెరికా వాడుకుంది. డెబ్బయ్యవ దశకంలో కొంతకాలం చైనాతో దౌత్య సంబంధాలకు మార్గంగా ఉపయోగించుకుంది. ఎనభయ్యవ దశకంలో అఫ్గానిస్థాన్‌లో ముజాహిదీన్లకు మద్దతు ఇచ్చేందుకు పాక్‌ను పావుగా వాడుకుంది. అరవై, తొంభయ్యవ దశకాల్లో మాత్రం ఇరుదేశాల మధ్య అంతగా సంబంధాలు లేవు. 2001లో అమెరికాలో అల్‌ఖైదా దాడి తరవాత అగ్రరాజ్యం చేపట్టిన ఉగ్రవాదంపై పోరుతో పాక్ ప్రాధాన్యం మళ్లీ పెరిగి 2011దాకా కొనసాగింది. మరోవైపు, పాకిస్థాన్–చైనా సంబంధాలు 1960ల నుంచీ వ్యూహాత్మక విశ్వసనీయతతో భౌగోళిక, ఆర్థిక కోణాల్లో పరస్పర ఆధారితంగా, సుస్థిరంగా కొనసాగాయి. పాకిస్థాన్‌కు దౌత్య, ఆర్థిక, సైనిక, సాంకేతిక, అణు, రక్షణ రంగాల్లో చైనా పూర్తిస్థాయిలో మద్దతు అందించింది.

వ్యూహాత్మక బంధం కాదు...

అమెరికా, పాకిస్థాన్‌లు మళ్లీ చేరువయ్యేందుకు పరస్పర ప్రయోజనాలే కారణమవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో కునారిల్లుతున్న ఇస్లామాబాద్‌కు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల నుంచి సాయం అందాలన్నా, ఫైనాన్సియల్ టాస్క్‌ఫోర్స్ ఆంక్షలను తప్పించుకోవాలన్నా అమెరికా సహకారం కావాలి. బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు, తెహ్రీకే తాలిబన్ దాడులను ఎదుర్కొనేందుకూ వాషింగ్టన్ తోడ్పాటు అవసరం. అగ్రరాజ్యంతో సంబంధాలు మెరుగైతే, చైనాపై ఆధారపడటాన్ని కొంతమేర తగ్గించుకోవచ్చు. టెక్నాలజీ, క్రిటికల్ మినరల్స్ లాంటి రంగాల్లో అమెరికా పెట్టుబడులను ఆకర్షించవచ్చు. అన్నింటికన్నా ముఖ్యంగా భారత్‌తో ఉద్రిక్త పరిస్థితులను సమతుల్యం చేసుకోవడానికి పాక్‌కు అమెరికాతో అనుబంధం చాలా అవసరం. అమెరికా వైపు నుంచి చూస్తే– మధ్యఆసియా, ఇరాన్‌లలో నెలకొన్న పరిస్థితులుబీ ఈ ప్రాంతంలో పెరుగుతున్న రష్యా, చైనాల ప్రాబల్యం దృష్ట్యా వాటిని ఎదుర్కోవడానికి పాక్ అవసరం పడుతుంది. మధ్యఆసియా, పశ్చిమాసియా, దక్షిణాసియా, అరేబియా ప్రాంతాల్లో తిరిగి పట్టు బిగించడానికీ అది కీలకమవుతుంది. పాకిస్థాన్‌లో అస్థిర పరిస్థితులు నెలకొంటే, అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదముంది. దీన్ని నిరోధించాలన్నా, అణ్వాయుధ టెక్నాలజీ, ముడిపదార్థాలు ఇరాన్‌లాంటి దేశాలకు అందకుండా చూడాలన్నా పాక్ తమ కనుసన్నల్లో ఉండాల్సిందేనని అమెరికా కోరుకుంటోంది. అందుకని అమెరికా, పాకిస్థాన్‌లు చేరువ కావడాన్ని లావాదేవీలతో కూడిన సంబంధంగానే చూడాలి. పరస్పర విశ్వాసంతో కూడిన దీర్ఘకాలిక వ్యూహాత్మక బంధంగా దీన్ని భావించలేం.మరోవైపు అమెరికా,



పాకిస్థాన్‌ల సాన్నిహిత్యం తనపై ప్రభావం చూపనంతవరకు చైనా ఆందోళన చెందదు. ఆ రెండు దేశాల సంబంధాలు పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరిస్తాయని, తనపై భారాన్ని కొంతమేర తగ్గిస్తాయని చైనా భావిస్తోంది. అంతర్జాతీయ వ్యవహారాల్లో రాజకీయంగా పాకిస్థాన్ ఒంటరితనం తగ్గి, ఆ దేశం పట్ల పాశ్చాత్య ప్రపంచంలో విశ్వాసం పెరిగితే... అక్కడి తన పెట్టుబడులు లాభదాయకంగా మారుతాయనేది చైనా ఆశ. ఇలాంటి అంచనాలు నిజమయ్యేలా ఇటీవల అమెరికా బలూచిస్థాన్ వేర్పాటువాద గ్రూపులను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా ప్రకటిస్తూ, నిషేధం విధించింది. ఈ చర్యలు బలూచిస్థాన్‌లో చైనాకు మేలు చేస్తాయి.

అమెరికాకే నష్టం

ట్రంప్ పాకిస్థాన్‌లోని రాజకీయ నాయకత్వానికి బదులు నేరుగా సైన్యాన్నే సంప్రదించడంలో ఆశ్చర్యమేమీ లేదు. చారిత్రకంగా పాక్ విదేశాంగ, భద్రతా విధానాలను ఆ దేశ సైన్యమే నిర్ణయిస్తోంది. కాబట్టి, నేరుగా సైన్యంతోనే సంప్రదింపులు చేపట్టడం లావాదేవీల ఆధారిత సంబంధాలనే ప్రతిబింబిస్తోంది. భారత్–అమెరికా మధ్య ఉన్నవి మాత్రం వ్యూహాత్మక సంబంధాలే. ఇండియా... తన ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకోకపోవడం, తమ వ్యవసాయ ఉత్పత్తులకు ద్వారాలు తెరవకపోవడం అమెరికాను అసంతృప్తికి గురిచేస్తోంది. ఇండియాతో సంబంధాలు చెడగొట్టుకుంటే– ఇండో పసిఫిక్ ప్రాంతంలో అగ్రరాజ్య దీర్ఘకాలిక ప్రయోజనాలకు ముప్పుతప్పదు. ఇది అంతర్జాతీయ సంబంధాల్లో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చు. ముఖ్యంగా భారత్ చైనాల మధ్య... 'బ్రిక్స్' కూటమిలో రష్యా, చైనా, భారత్, బ్రెజిల్ దేశాల మధ్య సంబంధాలను పెంచే అవకాశముంది. ఫలితంగా, అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలకు దారితీయవచ్చు. అమెరికాకు ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ వాంఛనీయం కాదు.

## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

హైదరాబాద్,నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు– విచారణలో వెల్లడైంది.

# గోదావరి ఉధృతి

రాజమహేంద్రవరం, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉంది. తెల్లవారుజామున అధికారులు రెండో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో పరివాహక ప్రజలను అప్రమత్తం చేశారు. స్కూళ్లకు కూడా పలు ప్రాంతాల్లో సెలవులు ఇచ్చారు. సముద్రంలోకి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నట్లు– హెడ్ వర్క్స్ ఈఈ జి. శ్రీనివాసరావు వెల్లడించారు. సాయంత్రానికి బ్యారేజీకి 14 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశమున్నట్లు– ఆయన తెలిపారు. ప్రస్తుతం ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 14.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. గోదావరి నదీపాయలు వశిష్ఠ, వైనతేయ, గౌతమి నదీపాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పి. గన్నవరం మండలంలోని నాలుగు లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వరద ఉధృతి దృష్ట్యా ఆయా గ్రామాల్లోని విద్యార్థులకు తహసీల్దార్ సెలవులు ప్రకటించారు. వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉండటంతో లోతట్టు– ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# ఏ ఒక్కరి పెన్షన్ తొలగించలేదు

అమరావతి, ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా గగ్గోలు పెడుతున్న వైసీపీ పార్టీ నేతల ఆరోపణలను ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిప్పికొట్టారు. అవన్నీ పూర్తిగా అవాస్తవాలేనని కొట్టిపడేస్తూ పెన్షన్ల విషయంలో ఎలాంటి తొలగింపులు లేవన్నారు. ప్రభుత్వ విధివిధానాలపై స్పష్టత ఇచ్చారు. కూటమి అధికారం చేపట్టి 15 నెలలు కావొస్తోందని.. ఈ వ్యవధిలో ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం 65 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. గత కొన్ని రోజులుగా 4 లక్షల 50 వేలు పెన్షన్లను తొలగించారంటూ వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోందని.. దమ్ముంటే ఆధారాలు ఇవ్వాలని సవాల్ విసిరారు. శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేదరికం నుంచి ప్రజలు బయటకు రావాలని ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటున్న చాలామంది సంతృప్తిగా, ఆనందంగా ఉన్నారని తెలిపారు. భర్త చనిపోతే భార్యకు కూడా పెన్షన్ ఇస్తున్నామని.. కానీ, అనర్హులకు పెన్షన్లు రావని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్ కోసం చాలామంది నమోదు చేసుకున్నారని.. అందుకే 80 వేల మందికి నోటీ–స్ ఇచ్చామని అన్నారు. తగిన సర్టిఫికెట్ చూపిస్తే తిరిగి పెన్షన్ వస్తుందని స్పష్టం చేశారు. అర్హులకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వం ఉద్దేశమని వెల్లడించారు. 9 నెలల నుంచి పెన్షన్ వెరిఫికేషన్ ప్రాసెస్ జరుగుతోందని..7 లక్షల 95 వేల మంది పెన్షన్ వెరిఫికేషన్ ఇప్పటికే పూర్తయినట్లు– మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. హెల్త్ పెన్షన్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అధికారులు తనిఖీ చేస్తారని చెప్పారు. 20 వేల మంది డిసేబుల్ లిస్టులో పడిపోయారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ వృద్ధాప్య పెన్షన్‌లోకి కన్వర్ట్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర

న్యూఢిల్లీ, మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి – అద్వానీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్ఎస్ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్ఎస్ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్ఎస్ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్ఎస్ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్ఎస్ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్ఎస్ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు– యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అనన‌ట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ– చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ ఆద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆద్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులుప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు.

# జైలుకెళ్తే రాజీనామా చేయాల్సిందే...



న్యూఢిల్లీ,జైలుకు వెళ్ళే వారు తమ పదవులకు రాజీనామా చేయాల్సిందే అని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. అవినీతి చేసి జైలుకి వెళ్ళిన వారు తమ పదవులు అక్కడ నుంచి అనుభవిస్తామంటే అసలు కుదరదని ఆయన అంటున్నారు. రాజకీయ అవినీతిని సహించలేని ఒక చట్టం తీసుకుని వస్తున్నామని ఆయన చెప్పారు. అవినీతిపరులు జైలు నుంచి పాలిస్తుంటే చూస్తూ ఊరుకోవాలా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అవినీతిని సహించదు అని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగికి ఒక నీతి :

ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగులు జైలుకు వెళ్ళగానే కేవలం యాభై గంటలలోనే వారి ఉద్యోగం ఆటోమేటిక్ గానే పోతుందని మోడీ చెప్పుకొచ్చారు. అలాంటిది అవినీతి చేసి జైలుకు వెళ్ళి అక్కడ నుంచి పాలిస్తామంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. పదవులకు రాజీనామాలు చేయమంటే ఏ మాత్రం సహించేది లేదని అన్నారు. ప్రభుత్వాలను జైలు నుంచి ఎందుకు నడపాలని నిలదీ శారు.

ప్రధాని నుంచి మంత్రుల దాకా :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుని రాబోతున్న చట్టంలో ప్రధానుల నుంచి మంత్రుల దకా అంతా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం పదవులు పోతాయని మోడీ స్పష్టం చేశారు. అందరికీ ఒకే న్యాయం అన్నారు. అవినీతి ఎక్కడా ఉండరాదు అన్నది విధానం అని చెప్పారు. అందుకే 130 రాజ్యాంగ సవరణకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూనుకుందని ఆయన చెప్పారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక నిబద్ధతతో కూడుకున్న విధానం అనుసరిస్తోంది అని చెప్పారు.

కాంగ్రెస్ కి ఎందుకు వ్యతిరేకత :

అవినీతి లేని పాలన అవినీతికి తావు లేని రాజకీయం చేయడానికి తాము ఒక బిల్లుని తీసుకుని రావాలనుకుంటే దాని మీద కాంగ్రెస్ కి ఎందుకు అంత వ్యతిరేకత అన్నది అర్థం కావడం లేదని మోడీ అన్నారు. ఇది పూర్తిగా తప్పుడు వాదమని కాంగ్రెస్ ని ఆయన నిందించారు. అవినీతి చేసిన వారు మంత్రులుగా ముఖ్యమంత్రులుగా కొనసాగాలా అని ఆయన ప్రశ్నించారు ఈ రకమైన వైఖరిని అంతా మానుకోవాలని హితవు పలికారు.

బీహార్ నుంచే రాహుల్ తో ఢీ :

ఇదిలా ఉండగ్గా నరేంద్ర మోడీ బీహార్ లోని గయలో ఏకంగా 13 వేల కోట్ల రూపాయలు విలువ చేసే పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ సవరణ బిల్లు మీద బీహార్ నుంచే కాంగ్రెస్ కి రాహుల్ కి జవాబు ఇచ్చారు. రాహుల్ గాంధీ ఓటు అధికార్ యాత్ర అక్కడ నుంచే చేపడుతున్న నేపథ్యంలో మోడీ అవినీతి వ్యతిరేకత మీద తమ విధానం ఇది అని చెప్పడం విశేషం. అలా సరికొత్త డిబేట్ కి రాహుల్ ని ఆహ్వానించినట్లు అయింది అంటున్నారు.

బీహార్ కి వరాలు :

ఇదే సందర్భంలో ప్రధాని మోడీ బీహార్ కి ఎన్నో వరాలు ప్రకటించారు. బీహార్ లో వేగవంతమైన అభివృద్ధి కోసం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మోడీ అంటున్నారు. బీహార్లో ప్రారంభించిన ప్రాజెక్టులు బీహార్ పరిశ్రమలను బలోపేతం చేస్తాయని యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని ఆయన అన్నారు. గత పదకొండు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పేద కుటుంబాలకు శాశ్వత గృహాలు అందించామని, బీహార్లో 38 లక్షల ఇళ్లు నిర్మించామని మోడీ ప్రస్తావించారు.

ఆ క్రెడిట్ ని బీహార్ కి :

అంతే కాదు ఆపరేషన్ సిందూర్ భారతదేశ రక్షణ విధానంలో కొత్త గీతను గీసిందని ప్రధాని మోదీ అన్నారు. జమ్మూ కాశ్మీర్లో పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగినప్పుడు, ఉగ్రవాదులకు వారి ఊహకు మించి శిక్ష పడుతుందని తాను చెప్పానని మోదీ ప్రస్తావించారు. బీహార్ నుండి తీసుకున్న ప్రతిజ్ఞ నెరవేరిందని నేడు ప్రపంచం చూస్తోందని ఆయన అంటూ ఆ క్రెడిట్ ని బీహార్ కి ఇచ్చేశారు. అలాగే బీహార్లో రైల్వేల అభివృద్ధిపై ఎన్డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. మొత్తానికి ఆయన ఎన్నికల ప్రచారాన్ని ఈ విధంగా ప్రారంభించరు అని అంటున్నారు.

# షర్మిల మరోదారి వెతుక్కోవాల్సిందేనా?

ఆంధ్రప్రదేశ్ ,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పునరాలోచనలో పడ్డారా? కాంగ్రెస్ లో కొనసాగితే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని ఆమె ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. అందుకే అప్పుడప్పుడు అలా వచ్చి ఇలా వెళు తున్నారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్ లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు దాదాపుగా నూకలు చెల్లినట్లే. అసలు ఓటు బ్యాంకు కూడా లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీ అధినేత జగన్ కొల్లగొట్టుకుని వెళ్లిపోయారు. ఆ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం మాత్రం జరిగే పని కాదు. ఒకవైపు అనాలోచితంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను క్షమించకూడదని ప్రజల్లో బలంగా సెంటిమెంట్ నాటుకుపోయింది.

ఓటు బ్యాంకు లేక...

అదే సమయంలో జగన్ పార్టీకి దాదాపు పదేళ్ల నుంచి అలవాటుపడిపోయిన ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపునకు చూసే ఛాన్స్ లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేసిన తర్వాత ఎన్ని మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు వైఎస్ కుమార్తె అయిన షర్మిలను తెచ్చిపెడితే కనీసం కొన్ని సీట్లు అయినా రకపోతాయా? అని భావించి ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. అయితే గత ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. షర్మిల కూడా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఇక పార్టీ కేంద్ర నాయకత్వానికి కూడా ఆంధ్రప్రదేశ్ పై ఆశలు వదిలేసుకుంది. అందుకే పెద్దగా ఏపీ పాలిటిక్స్ ను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు.

కాంగ్రెస నాయకులు కూడా...

రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ దేశమంతా అన్ని రాష్ట్రాల పేర్లు




ప్రస్తావిస్తున్నప్పటికీ ఏపీ పేరును ఎత్తకపోవడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మరొకవైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై కూడా చాలా మంది నేతలలో ఉన్న అపోహలు తొలిగిపోయాయంటున్నారు. షర్మిల తన పదవిని అడ్డం పెట్టుకుని కేవలం తన సోదరుడు జగన్ పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వ్యక్తిగత విభేదాలకే పెద్దపీట వేస్తున్నారని అంటున్నారు. అందుకే పార్టీలో సీనియర్ నేతలు హర్షకుమార్, చింతామోహన్ వంటి నేతలు కూటమి ప్రభుత్వంపై గళం విప్పాల్సి వస్తుందంటున్నారు. ఈ సమయంలో వైఎస్ షర్మిల వేరే దారి వెతుక్కోవాల్సిందేనా? అన్న అభిప్రాయం ఆమె అనుచరుల నుంచి వినిపిస్తుంది. కాంగ్రెస్ లో ఎన్నాళ్లున్నా ఇంతే పరిస్థితి అని వారు షర్మిలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. మరి వైఎస్ షర్మిల ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# కాంగ్రెస్ తో జగన్ రాజీ?



అమరావతి, జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో సయోధ్య కుదుర్చుకున్నారా? సరైన టైంలో ఇండియా కూటమిలో చేరుతానని చెప్పారా? తన పార్టీ ఎంపీని రాయభారానికి పంపించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైసీపీ ఎంపీ ఒకరు సమావేశం అయ్యారు. దీంతో సదరు ఎంపీ పార్టీ మారుతారని ప్రచారం జరిగింది. కానీ ఆ వైసీపీ ఎంపీ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తాను పార్టీ మారే ఉద్దేశం లేదని తేల్చి చెప్పారు. దీంతో ఆయన జగన్ ఆదేశాలతోనే కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో భేటీ అయ్యారని ఢిల్లీ వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే జగన్ ఈ నిర్ణయా నికి వచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు బిజెపికి మద్దతు ఇస్తూనే.. కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నది ప్రధాన ప్రచారం. ఇటీవల ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి వైసిపి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వైసిపి ఎంపి కాంగ్రెస్ అధ్యక్షుడితో సమావేశం కావడం కొత్త చర్చకు దారితీసింది.

బిజెపి పై అప నమ్మకం

ప్రస్తుతం బిజెపి తెలుగుదేశం పార్టీకి కీలక మిత్రపక్షం. ఆ రెండు పార్టీల బలం రోజురోజుకు బలపడుతోంది. 2029 ఎన్నికల్లో సైతం ఆ రెండు పార్టీలు కలిసే వెళ్తాయి. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డికి స్పష్టత ఉంది. ఏపీలో కూటమి ప్రభుత్వం తనను ఇబ్బంది పెడుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కూడా వరుసగా కేసులు నమోదవుతున్నాయి. అరెస్టుల పర్వం కొనసాగుతోంది. జగన్మోహన్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం పట్టు బిగిస్తోంది. అయితే ఈ విషయంలో బిజెపి నుంచి కనీస స్థాయిలో భరోసా లభించడం లేదు. అయితే బిజెపి మరింతగా తన విషయంలో కఠినం అవుతుందని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. దానికి అడ్డుకట్ట వేయాలంటే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థికి మద్దతు తప్పనిసరి. అందుకే బిజెపి అడిగిందే తరువాయి మద్దతు ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. అయితే కేవలం తనపై ఉన్న కేసుల భయంతోనే జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి తలవంచాల్సి వస్తోంది.

ఖర్గేతో వైసీపీ ఎంపీ భేటీ

కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బరిలో దించింది. ఇండియా కూటమి పార్టీలన్నీ మద్దతు ప్రకటించాయి. కానీ ఏపీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్డీఏకు మద్దతు తెలిపింది. ఒకవైపు ఇలా పరిణామాలు జరుగుతుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మేడా మల్లికార్జున్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సమావేశం అయ్యారు. దీంతో మేడా మల్లికార్జున్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారని.. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని ప్రచారం నడిచింది. అటువంటిదేమీ లేదని.. తాను ఖర్గేను మర్యాదపూర్వకంగానే కలిశానని ప్రకటించారు మల్లికార్జున్ రెడ్డి. దీంతో ఈ అనుమానాలు మరింత పెరిగాయి. జగన్ కోసం రాయభారిగానే ఆయన ఖర్గేతో సమావేశం అయ్యారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీని దూరం చేసుకోవడం ఇష్టం లేక.. తాను ఏ పరిస్థితుల్లో బిజెపికి మద్దతు తెలిపింది వివరించేందుకు మేడా మల్లికార్జున్ రెడ్డిని జగన్మోహన్ రెడ్డి పంపించారని ఊహాగానాలు వస్తున్నాయి.

భవిష్యత్ అవసరాల దృష్ట్యా..

భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏకు జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలిపారు. కానీ జగన్ విషయంలో పాత కేసులు తెరపైకి రావు కానీ.. మిగతా రాజకీయ విషయాల్లో బిజెపి సహకరించే పరిస్థితి లేదు. అలాగని ఇతర రాజకీయ పక్షాలు కూడా జగన్మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. త్వరలో జగన్ అరెస్ట్ ఉంటుందని ప్రచారం సాగుతోంది. అదే జరిగితే జాతీయస్థాయిలో తనకు

# ఢిల్లీలో నకిలీ సీబీఐ అధికారుల చేతివాటం.. రూ.2.5 కోట్లతో జంప్




న్యూఢిల్లీ, దేశ రాజధాని ఢిల్లీలో నకిలీ సీబీఐ అధికారుల చేతివాటం కలకలం సృష్టించింది. నకిలీ సీబీఐ అధికారులుగా నటిస్తూ ఒక ముఠా ఏకంగా రూ. 2.5 కోట్లు దోచుకుంది.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా కేసుతో సంబంధం ఉన్న ఒక మహిళతో సహా ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.కోటికి పైగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కోట్లు దోచుకెళ్లిన కేటుగాళ్లు..

ఈ ఘటన తూర్పు ఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో వెలుగుచూసింది. ఘజియాబాద్లోని ఇందిరాపురం సమీపంలో నివసిస్తున్న వ్యాపారస్థుడు మన్జైత్‌ను పలువురు నకిలీ సీబీఐ అధికారులు టార్గెట్ చేసి అతని కార్యాలయంలో నుంచి దాదాపు రూ. 2.5 కోట్ల దోచుకెళ్లారు. ఆగస్టు 19న మన్జైత్ తన స్నేహితుడు రవిశంకర్‌ను తన ఆఫీస్ నుంచి రూ. 1.10 కోట్లు తన ఇంటికి తీసుకురావాలని చెప్పాడు. దీంతో రవిశంకర్ నగదు బ్యాగుతో బయటకు రాగానే, నలుగురు వ్యక్తులు రెండు కార్లలో వచ్చారు. వారిలో ఒక మహిళ కూడా ఉంది. వచ్చిన వాళ్లు తమను తాము సీబీఐ అధికారులమని పరిచయం చేసుకొని రవిశంకర్‌పై దాడి చేసి, డబ్బు బ్యాగును లాక్కున్నారు. తర్వాత ఆయను బలవంతంగా ఆఫీసు లోపలికి తీసుకెళ్లి, అక్కడ ఉన్న మన్రోత్ ఉద్యోగి దీపక్ మహేశ్వరిని కొట్టారు. అనంతరం వారు ఆఫీసులో ఉంచిన మిగిలిన నగదును కూడా తమతో తీసుకెళ్లారు. ఈక్రమంలో ముఠా సభ్యులు వారిద్దరిని కూడా వారితో బందీలుగా తీసుకెళ్లారు. అనంతరం చింతామణి అండర్పాస్ దగ్గర రవిశంకర్‌ను, నిగంబోధ్ ఘాట్ దగ్గర మహేశ్వరిని వదిలి వెళ్లారు.విషయం తెలుసుకొని మన్జైత్ వివేక్ విహార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. డీసీపీ ప్రశాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. సంఘటన స్థలం, చుట్టుపక్కల ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించగా, నిందితులు వాడిన వాహనాలు ఢిల్లీలోని సాకేత్లో ఉన్న ఒక ఎన్జీఓ పేరుతో అద్దెకు తీసుకున్నట్లు తేలిందన్నారు. ఈక్రమంలో ఫరీదాబాద్ నుంచి ఇద్దరు అనుమానితులను అరెస్టు చేశామన్నారు. వారిలో ఒకరు అస్సాంకు చెందిన పపోరి బారువా (31) అనే మహిళ కాగా, మరోకరు తుగ్లకాబాద్‌కు చెందిన దీపక్(32)గా గుర్తించినట్లు తెలిపారు. ఈ మహిళ ఒక ఎన్జీఓకు కార్యదర్శిగా పని చేస్తుందని, నిందితుల నుంచి రూ. 1.08 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన వారిని కూడా గుర్తించామని, అతి త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు.

# ఉగ్రవాదులకు సపోర్ట్ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు.



జమ్మూ కాశ్మీర్: జమ్మూ కశ్మీర్ కి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులపై ఉగ్రవాద సంబంధాలు బయటపడ్డాయి. దీంతో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా శుక్రవారం ఈ ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను తొలగించారు.వీరు పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల కోసం పనిచేస్తున్నారని దర్యాప్తులో తేలింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 (2) (సి) ని ఉటంకిస్తూ.. లెఫ్టినెంట్ గవర్నర్ ఉద్యోగలను తొగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఆ నిందితులను కుప్వారాలోని కర్నాలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఖుర్షీద్ అహ్మద్ రాథర్‌గా, అసిస్టెంట్ పశుసంవర్ధకుడు (గొర్రెల పెంపకం విభాగం) సియాద్ అహ్మద్ ఖాన్‌గా గుర్తించారు.

ఖుర్షీద్ అహ్మద్ రాథర్ ఎవరు?

ఉగ్రవాద సంస్థల కోసం పనిచేస్తున్న ఖుర్షీద్ అహ్మద్ రాథర్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఖుర్షీద్ 2003లో ప్రభుత్వ సేవలో (తాత్కాలికంగా రహ్బర్-ఎ-తలీమ్ కింద) నియమితులయ్యాడు. 2008 నుంచి విధులు కొనసాగిస్తున్నాడు.. ఖుర్షీద్ లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు OGWగా పనిచేస్తున్నారు. యువతకు విద్యను అందించడానికి, తన విధిని నిర్వర్తించడానికి ప్రభుత్వం నుంచి జీతం తీసుకున్నాడు ఖుర్షీద్. మరోవైపు.. ఎల్ఇటి ఉగ్రవాద కార్యకలాపాలకు చురుకైన మాధ్యమంగా పని చేశాడు. లష్కరే తోయిబాకి చెందిన ఉగ్రవాదులకు ఖుర్షీద్‌ను ఆయుధాలు, మందుగుండు సామగ్రి, మాదకద్రవ్యాలను సరఫరా చేసేవాడని తేలింది. అతను ఉగ్రవాద హ్యాండర్లు మంజూర్ అహ్మద్ షేక్ అలియాస్ షకూర్, జావిద్ అహ్మద్‌లతో సంబంధాలు కలిగి ఉన్నాడు. ఖుర్షీద్, అతని సహచరులను నుంచి 5 AK టైప్ (షార్ట్), MP 5 రైఫిల్స్, 1 AK-47 రైఫిల్, 2 పిస్టల్స్, 5 MP, 5 మ్యాగజైన్స్, 2 పిస్టల్ మ్యాగజైన్స్, 1 %ూఖ%-47 మ్యాగజైన్, 20 AK-47 రౌండ్లు వంటి భారీ ఆయుధాలు, మందుగుండు సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

సియాద్ అహ్మద్ ఖాన్ ఎవరు?

సియాద్ అహ్మద్ ఖాన్ వృత్తిరీత్యా అసిస్టెంట్ యానిమల్ కీపర్. సియాద్ 2004లో గొర్రెల పెంపకం విభాగంలో అసిస్టెంట్ యానిమల్ కీపర్‌గా నియమితులయ్యాడు. అతను ఇష్టపూర్వకంగా పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఇటి) కోసం పనిచేయడం ప్రారంభించాడు. సియాద్ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించి, వారికి ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సరఫరా చేసేవాడు. సియాద్ ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించడానికి మాదకద్రవ్యాలను కూడా అక్రమంగా రవాణా చేయడం ప్రారంభించాడు. జనవరి 12, 2024న కుప్వారా కేరన్‌లోని పీర్ బాబా దర్గా వద్ద జమ్మూ కాశ్మీర్ పోలీసులు, సైన్యంలోని నాకా పార్టీ సియాద్‌ను ఆపి అరెస్టు చేసి అరెస్టు చేసిందని దర్యాప్తు అధికారులు తెలిపారు. అతడి నుంచి ఒక AK-47 స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదులకు దాన్ని అప్పగించేందుకు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. అతని సహచరుడు రఫాకత్ అహ్మద్ ఖాన్ నుంచి ఒక పిస్టల్, ఒక పిస్టల్ మ్యాగజైన్, 5 పిస్టల్ రౌండ్లు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో సియాద్ ఖాన్ పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్ బషరత్ అహ్మద్ ఖాన్‌తో సంబంధాలు కలిగి ఉన్నాడని, సియాద్ ఖాన్, అతని సహచరుల ద్వారా ఎల్ఓసీ కంచె సమీపంలోని కేరన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రి మరియు మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసేవాడని తేలింది.

# తిరుమలకు కూడా ఉచితం.. జగన్ పుణ్యమే..!

అమరావతి,ప్రభుత్వం ఒక పథకాన్ని అమలు చేస్తున్నట్టుగా బిల్డప్పులు ఇచ్చుకుంటూ, అందులో మడత పేచీలు పెట్టి వంచనకు పాల్పడుతుంటే.. ప్రజల పక్షాన నిలదీయడం ప్రతిపక్షం పని. ప్రజల గొంతుకను వినిపించడం, ప్రజల పక్షానం పోరాడడం వారి విధి.మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించిన స్త్రీ శక్తి పథకం అమలు విషయంలో ఎన్డీఏ సర్కారు.. రకరకాల మడత పేచీలు పెట్టింది. వైఎస్సార్ కాంగ్రెస్ ఈ విషయంలో గట్టిగానే పోరాడింది. ప్రభుత్వానికి దిగి రాక తప్పలేదు. ఇప్పుడు తిరుమలతో సహా ఘాట్ రోడ్ల అన్నింటిలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు అంటే.. కేవలం జగన్ మోహన్ రెడ్డి పుణ్యమే అని మహిళలు అనుకుంటున్నారు.ఒకవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అధికారంలోకి వచ్చిన రెండో రోజున ఆర్టీసీ బస్సులలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించారు. అలాంటిది తాను రాష్ట్రంలోని మహిళలను ఊరించడానికి రెండు సంవత్సరాల కిందట ప్రకటించిన ఇదే హామీని చంద్రబాబు నాయుడు అనేక షరతులతో, నిబంధనలతో, మడత పేచీలతో ఇన్నాళ్లకు అందుబాటులోకి తీసుకువచ్చారు. పైగా ఇందులో వీలయినంత తక్కువ మందికి ఉచిత ప్రయాణం అవకాశం కల్పిస్తూ ఒక అతిపెద్ద వంచనకు తెరతీశారు.అయితే మహిళలకు ఏదో ఒరగబెడుతున్నట్లుగా దాదాపు 25 నెలలకు పైగా మాయమాటలు చెబుతూ వచ్చి, ఇంత దారుణంగా మోసం చేయడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన పోరాటం సాగించింది. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాలను, ఏర్పాటు చేసిన విధివిధానాలను ఒకటొక్కటిగా వెనక్కు తీసుకోవాల్సి వస్తోంది.ఉచిత ప్రయాణం ప్రారంభించినప్పుడు.. ఘాట్ రోడ్లలోనూ తిరుమలకు వెళ్లే బస్సుల్లోను ఈ ప్రయాణం వర్తించదని, ఆర్టీసీ తేల్చింది. ఘాట్ రోడ్లలో ఉచితం ఇవ్వకపోతే మన్యం ప్రాంతాలలో ఉండే లక్షలాది ముందే మహిళలను మోసం చేసినట్లే కదా అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు దాడికి దిగింది. దాంతో మెట్టు దిగిన చంద్రబాబు సర్కార్ రెండో రోజున ఘాట్ రోడ్లలో అనుమతిని మంజూరు చేసింది. తిరుమలకు మాత్రం వారు పట్టు సడలించలేదు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా మడమతిప్పని పోరాటం సాగించింది. దాంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ తిరుమలకు కూడా ఉచిత అవకాశం కల్పించబోతున్నామని ఎట్టకేలకు ప్రకటించారు.ఇది కేవలం జగన్మోహన్ రెడ్డి సాగించిన ప్రజా పోరాటం ఫలితమే అని పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రకరకాల మడతపేచీలతో పేదలకు కలిగే లబ్ధిని కుదించడానికి చంద్రబాబు ప్రయత్నిస్తే.. జగన్మోహన్ రెడ్డి తన పోరాటాలతో ప్రజల పక్షాన నిలబడడం గొప్ప విషయం అని అంటున్నారు.



# ఏసీబీకి వలలో వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్



వనస్థలిపురం: వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం– తుర్కయాంజల్‌కు చెందిన ఓ వ్యక్తి తనకు ఉన్న 200 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సబ్‌రిజిస్ట్రార్ రాజేశ్‌ను సంప్రదించాడు.ఈ సందర్భంగా ప్లాటు రిజిస్ట్రేషన్ కోసం రాజేశ్ రూ. 1 లక్ష లంచం డిమాండ్ చేశాడు. తర్వాత చర్చల అనంతరం రూ. 70 వేల వద్ద ఒప్పందం కుదిరింది. దీంతో ఆ స్థల యజమాని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు రెడీ చేసిన ట్రాప్ ఆపరేషన్‌లో, రూ. 70 వేల లంచం మొత్తాన్ని డాక్యుమెంట్ రైటర్ రమేశ్ తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. విచారణలో అతడు సబ్‌రిజిస్ట్రార్ సూచన మేరకే డబ్బులు స్వీకరించినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం ఏసీబీ అధికారులు సబ్‌రిజిస్ట్రార్ రాజేశ్‌తో పాటు రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com